# విశ్వసనీయతకు నిలువెత్తు సాక్ష్యం

# తుంబూరు దయన్న

ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ పటంలో ఆయనొక అజేయ శక్తి. ప్రతి పల్లెకూ ఆయన పేరు ఒక భరోసా. వ్యూహం ఆయన ఇంటి పేరు.. నమ్మకం ఆయన నైజం. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమా చార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి కవచంలా, ఆయన రాజకీయ సామ్రాజ్యానికి అపర చాణక్యుడిలా నిలుస్తున్న తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం ఈ నెల 10వ తేదీ సందర్భంగా ప్రత్యేక కథనం.

08




W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

9-2-2026





07

# క్లైమాక్స్

## ఉద్ధృతమైన అభ్యర్థుల మధ్య పోరు..!

- విజయంపై ఎవరి ధీమా వారిదే
- డబ్బు పంపకాలకు రంగం సిద్ధం
- నేటితో ముమ్మర ప్రచారానికి తెర
- 11న మున్సిపల్ కార్పొరేషన్ పోలింగ్



మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. రంగంలో ఉన్న అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ గత వారం రోజుల నుండి ప్రచారానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ సిపిఐ బిజెపి పార్టీల నుండి అభ్యర్థులు నిలబడడంతో పాటు కొంతమంది రెబల్స్, స్వతంత్ర అభ్యర్థులు రంగంలో ఉన్నారు. రోజు గడుస్తున్న కొద్ది ఎన్నికల ప్రచారం హోరెత్తుతుంది. సోమవారంతో ఎన్నికల ప్రచారం ముగియనున్నది. ప్రచారానికి ఒక్కరోజు మాత్రమే ఉండడంతో పార్టీలు అభ్యర్థుల విజయం కోసం పార్టీల సీనియర్ నాయకులు మరింత ప్రచారాన్ని ఉద్ధృతం చేయనున్నారు.

భద్రాద్రి బ్యూరో, మహా

## ప్రతి ఇంటిలో ఎన్నికలపైనే చర్చ..

ప్రతి ఇంటిలో ఎన్నికలపైనే చర్చ సాగుతుంది. ప్రధాన పార్టీల నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు కూడా ఎన్నికల గురించి మాట్లాడు కుంటున్నారు. ఎవరైనా ఇంటికి వస్తే ఎలా ఉన్నారని అడగకుండా మీ ప్రాంతంలో ఎవరు గెలుస్తారని అడుగుతున్నారు. అభ్యర్థులు మాత్రం సర్వేలపై ఆరాలు తీస్తున్నారు. పదింతలు విజయం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. విజయమో వీరస్వర్గమో తేల్చుకోవాల్సిన తరుణం కావడంతో అభ్యర్థులు భారీగా డబ్బులను వెదజల్లుతున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఎన్నికలు కొంత మంది అభ్యర్థులకు అత్యంత ఇంపార్టెంట్ గా మారాయి. ఒకవేళ గెలవకపోతే ఈ ఎన్నికలు వారికి చివరి ఎన్నికలు కావడంతో పాటు రిటైర్మెంట్ కూడా తప్పదనే చర్చ జిల్లాలో నెలకొంది.



# కాంగ్రెస్ చెత్త పాలనతో ప్రజలకు కష్టాలు

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పండి
- బీఆర్ఎస్ అభ్యర్థులకు పట్టం కట్టండి
- కార్పొరేషన్ ను మోడల్గా తీర్చిదిద్దుతాం
- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

05




## మున్సిపాలిటీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి జితేష్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు నిర్వహించిన 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు సహాయక సిబ్బందికి ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా చేపట్టిన ఓటింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు.

02

# భద్రాద్రి గిరి రత్నం



### అండర్ 23 ఉమెన్స్ క్రికెట్ రాష్ట్ర జట్టుకు ఎంపికైనా వైష్ణవి రత్న

ఏజెన్సీ మారుమూల గ్రామం నుంచి ఓ గిరి బిడ్డ అండర్ 23 ఉమెన్స్ తెలంగాణ రాష్ట్ర క్రికెట్ జట్టు కు ఎంపిక ఐనది. వివరాలు..హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రకటించిన అండర్ 23 ఉమెన్స్ తెలంగాణ రాష్ట్ర జట్టులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గడ్డంపల్లికి చెందిన పోలేబోయిన వైష్ణవి రత్నకు చోటు దక్కింది.

02
FOLLOW: @ANNTELUGU
9-2-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# భద్రాద్రి గిరి రత్నం

## అండర్ 23 ఉమెన్స్ క్రికెట్ రాష్ట్ర జట్టుకు ఎంపికైనా వైష్ణవి రత్న

- హెచ్ సీ ఏ ప్రకటించిన జాబితాలో పీ. వైష్ణవి రత్నకి చోటు
- తల్లిదండ్రులు,కుటుంబ సభ్యుల ప్రోత్సాహం మరువనిది
- అమ్మాయిలు సాధించగలరు అనడానికి క్రికెట్ ఒక మార్గం
- క్రికెట్ నాకు ప్రాణం



ఏజెన్సీ మారుమూల గ్రామం నుంచి ఓ గిరి బిడ్డ అండర్ 23 ఉమెన్స్ తెలంగాణ రాష్ట్ర క్రికెట్ జట్టు కు ఎంపిక ఐనది. వివరాలు..హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రకటించిన అండర్ 23 ఉమెన్స్ తెలంగాణ రాష్ట్ర జట్టులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గడ్డంపల్లికి చెందిన పోలేబోయిన వైష్ణవి రత్నకు చోటు దక్కింది. బీసీసీఐ ఆధ్వర్యంలో ప్రాక్టీసు మ్యాచ్‌లు ఈ నెల 11 నుంచి 17 తారీ కు వరకు నాగపూర్‌లో జరుగనున్నాయి.ముంబై, విధర్భ, చతిస్గడ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు వన్డే మ్యాచ్ లలో తలపడనున్నాయి.

### పోలేబోయిన వైష్ణవి రత్న నేపథ్యం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గడ్డంపల్లి పంచాయతీ గడ్డంపల్లి కి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు పోలే బోయిన అనిల్ కుమార్, ఆయుర్వేద వైద్యురాలు అరుణ ల మొదటి సంతానం పోలేబోయిన వైష్ణవి రత్న .పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. తల్లిదండ్రుల ప్రోత్సహంతో వైష్ణవి రత్న చిన్నతనం నుంచి క్రికెట్ పై మక్కువ పెంచుకుంది. తండ్రి పోలబోయిన అనిల్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయుడు కావడంతో తన కూతురుని ఇండియాకి ఆడిపించాలనే దృఢ సంకల్పంతో వైష్ణవికి చిన్నతనంలోనే బ్యాట్ ని పట్టించారు. అమ్మానాన్నల ఆకాంక్షలకు అనుగుణంగా నానాటికి క్రికెట్లో రాటు తేలింది. ఆమె పాల్గొన్న అనేక క్రికెట్ పోటీలలో అత్యున్నతంగా రాణించి సెలెక్టర్ల దృష్టిలో పడి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక అయింది. దీనితో వైష్ణవి కఠోర శ్రమకు ఫలితం దక్కడంతో ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమ కూతురు రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం పట్ల వైష్ణవి రత్న తల్లిదండ్రులు, సోదరుడు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఆనందంలో మునిగిపోయారు.







### భారత మహిళా జట్టు జెర్సీ ధరించడమే తన అంతిమ లక్ష్యం

చిన్నప్పటి నుంచి క్రికెట్ అంటే మక్కువ ఉన్న వైష్ణవి రత్న ఏదో ఒక రోజు భారత మహిళా జట్టు జెర్సీ ధరించడమే తన అంతిమ లక్ష్యం అని చెబుతుంది. తెలంగాణ అండర్ -23 రాష్ట్ర శిబిరంలో ఆమె ప్రదర్శనలు సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించినప్పుడు ఆమె ప్రతిభ , కృషి స్పష్టంగా కనిపించింది. హర్యానా జట్టులోకి వచ్చిన తర్వాత తాను "ఆనందంలో ఉన్నాను" అని సుమన్ చెప్పింది మరియు తన కోచ్ ఉధమ్ సింగ్ మరియు నిషాన్ పబ్లిక్ స్కూల్‌లో క్రికెటర్ సుమిత్ నర్వాల్ నిర్వహిస్తున్న నర్వాల్ అకాడమీలోని మొత్తం జట్టుకు వారి మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. "ఈ టోర్నమెంట్‌లో నా 100 శాతం ఇవ్వడానికి నేను నా వంతు ప్రయత్నం చేస్తాను" అని ఆమె దృఢ సంకల్పంతో చెప్పింది. 888అవకాశం లభిస్తే అమ్మాయిలు అబ్బాయిల మాదిరిగానే సాధించగలరని నిరూపించడానికి క్రికెట్ ఒక మార్గం తన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ క్రికెటర్ పోలేబోయిన వైష్ణవి రత్న క్రికెట్ తనకు కేవలం ఒక క్రీడ కంటే ఎక్కువ అని అన్నారు. "అవకాశం లభిస్తే అమ్మాయిలు అబ్బాయిల మాదిరిగానే సాధించగలరని నిరూపించడానికి క్రికెట్ ఒక మార్గం" అని ఆమె చెప్పింది, తెలంగాణ గ్రామీణ ప్రాంతంలోని ఇతర యువతులు తమ కలలను నిజం చేసుకోవడానికి ప్రేరణనివ్వాలని ఆమె దృఢంగా నిశ్చయించుకుంది. మారుమూల ఏజెన్సీ గ్రామం నుంచి వైష్ణవి రత్న ఎంపికతో తన క్రీడా జీవితంలో ఒక పెద్ద అడుగు వేయడమే కాకుండా, ఈ ప్రాంతంలోని ఔత్సాహిక బాలిక క్రికెటర్లకు ఆదర్శంగా నిలిచింది. భవిష్యత్తులో వైష్ణవి రత్న జాతీయ జట్టుకు ఎంపిక కావాలనే తన స్వప్నం నెరవేరాలని వైష్ణవి రత్న అభిమానులు భగవంతు డు కోరుకున్నారు.

# సిపిఐ అభ్యర్థుల గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు

- డబ్బు రాజకీయాలకు చెక్ పెడదాం
- జనరంజక పాలనకు సిపిఐ అభ్యర్థులను గెలిపిద్దాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా
- ఇంటింటికీ చేరిన ఎర్రబాట ప్రచారం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం కార్పొరేషన్ కు జరుగుతున్న పాలకవర్గం ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపు ఏ శక్తి అడ్డుకోలేదని డబ్బు రాజకీయాలకు ఈ ఎన్నికలు చెక్ పెట్టనున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని 53, 59, 60, 15, 49 డివిజన్లలో జరిగిన ఇంటింటి ప్రచారం, రోడ్ షోల్లో ఆయన పాల్గొన్నారు. ప్రధాన సెంటర్లలో జరిగిన సమావేశాల్లో మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రత్యక్షమయ్యే నాయకులతో ప్రజలకు ఒరిగేదేమీలేదని వారి మోసపూరిత మాటలు శుష్కవాగ్దానాలు నమ్మి మోసపోవద్దన్నారు. వందేళ్లుగా ప్రజల మధ్యవుంది సేవలందిస్తున్న సిపిఐని ప్రజలు ఆదరించి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో మరింత అభివృద్ధిని సాధించుకునేందుకు విజ్ఞతతో ఓటు వేయాలన్నారు. జనరంజక పాలన సిపిఐతోనే సాధ్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అభ్యర్థులు బండి నర్సింహా, ఇమ్రాన్ మహమ్మద్, బేత అనంతలక్ష్మి, కనుకుంట్ల శాంతి, బోయిన విజయ్ కుమార్, పట్టణ నాయకులు పాల్గొన్నారు







# ప్రవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించాలి

- అందరికీ కనిపించే విధంగా ధరల పట్టిక డిస్ప్లే చేయాలి
- ఆర్ ఎంపీ పి.ఎం.పి క్లినిక్‌లలో అధిక శక్తి యాంటీబయాటిక్స్ నిల్వలు గుర్తింపు
- నిల్వలపై వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ
- జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం ప్రాంతంలోని ప్రైవేట్ వైద్య సంస్థలపై జిల్లా వైద్య ఆరోగ్య అధికారి(డిఎం అండ్ హెచ్ ఓ) తుకారం రాథోడ్ ఆదివారం తనిఖీలు నిర్వహించారు. గాయత్రి నర్సింగ్ హోమ్, యామిని హాస్పిటల్, శీను ఇఎన్ టి హాస్పిటల్ తో పాటు రమేష్(ఆర్.ఎం.పి), నియోమీ(పి ఎం పి) క్లినిక్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాఖ అధికారి తుకారం రాథోడ్ ప్రైవేట్ ఆసుపత్రులకు పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. సేవల ధరల జాబితాను ప్రజలకు కనిపించేలా ఉంచాలని సూచించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూచించిన రేట్ల ప్రకారం మాత్రమే చార్జీలు వసూలు చేయాలన్నారు. విధులు నిర్వహిస్తున్న వైద్యుల పేర్ల జాబితాను ప్రదర్శించాలని పేర్కొన్నారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. అవసరమైన అన్ని పత్రాలను రిసెప్షన్ వద్ద అందుబాటులో ఉంచాలని చెప్పారు. పిఎంపి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌లలో అధిక శక్తి యాంటీబయాటిక్స్ నిల్వలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ల్యాబ్ పరీక్షల కోసం రిఫరల్ స్లిప్‌లు జారీ చేస్తున్నట్లు గమనించినట్లుగా పేర్కొన్నారు. రోగులకు ఇంజెక్షన్లు ఇస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. పై కారణాల వల్ల రెండు పీఎంపీలకు నోటీసులు జారీ చేయబడిందన్నారు. 6 రోజుల్లోగా వివరణ సమర్పించాలని ఆదేశించారు. లేకపోతే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంపి హెచ్ ఈఓ భద్రు, డిపిఎమ్ఓ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో జ్యోతి ఈవెంట్స్ సాంస్కృతిక సందడి

## హనుమాన్ గార్డెన్స్‌లో ఘనంగా ప్రారంభమైన కళా కార్యక్రమాలు

**మణుగూరు, మహా:** మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామంలోని హనుమాన్ గార్డెన్స్‌లో జ్యోతి ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం అదివారం ఘనంగా ప్రారంభమైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఔత్సాహిక కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. సాధారణంగా హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో మాత్రమే కనిపించే ఈ తరహా విస్తృత సాంస్కృతిక కార్యక్రమాలను మణుగూరు పట్టణంలో నిర్వహించడం విశేషమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మణుగూరు కు చెందిన పూజారి జ్యోతి ముందుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం పట్టణానికి గర్వకారణమని పలువురు ప్రశంసించారు.కళాకారులకు వేదిక కల్పించడమే లక్ష్యంగా జ్యోతి ఈవెంట్స్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని నిర్వాహకులు తెలిపారు.



ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా మణుగూరులో కళా, సాంస్కృతిక వాతావరణం మరింత ఉత్సాహంగా మారుతుందని వారు పేర్కొన్నారు. ప్రజల నుంచి కూడా ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ఔత్సాహిక గాయనీ గాయకులు హాజరై తమ మధుర గాత్రంతో శ్రోతలను మైమరిపించారు. వివిధ రకాల పాటలతో కార్యక్రమం కళకళలాడగా, ప్రేక్షకులు ఉత్సాహంగా స్పందించారు.

# సీఎం కప్ పోటీల్లో దుమ్ముగూడెం విద్యార్థులు ప్రతిభ

**మహా దుమ్ముగూడెం:** సీఎం కప్ భద్రాచలం నియోజవర్గ పోటీల్లో దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. చర్ల మండలంలోని పూజారి గూడెం క్రీడ మైదానంలో జరుగుతున్న డివిజన్ స్థాయి మూడు రోజుల క్రీడా పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అండర్ 18 విభాగంలో మహేంద్ర పరుగు పందెంలో రెండవ స్థానం, యశ్వంత్ మూడో స్థానం మహిళల విభాగంలో ప్రజ్ఞ్యత మొదటి స్థానం,లక్ష్మీ ప్రసన్న రెండవ స్థానం, సుష్మలత 100 మీటర్లు 400 మీటర్లు ప్రథమ దిత్య స్థానాలు సాధించారు. అలానే దుమ్ముగూడెం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సేతు శరన్ చంద్ర షాట్ పుట్ విభాగంలో ప్రథమ బహుమతి, రిషి కేశవరెడ్డి రెండో బహుమతి దివాకర్ మూడో బహుమతి సాధించారు. ఈ క్రీడా పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థులు నేడు జిల్లాస్థాయిలో జరగబోయే క్రీడ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. క్రీడల్లో పథకాలు గెలుచుకున్న విద్యార్థులను దుమ్ముగూడెం సర్పంచ్ పెద్ది చిన్నక్క ఉపసర్పంచ్ బైరెడ్డి సతీష్ గ్రామ సెక్రెటరీ నరేష్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి పాఠశాల హెచ్ఎం సిబ్బంది గ్రామస్తులు తదితరులు అభినందించారు.



మహా పత్రిక
ANN తెలుగు

# బిజెపి అధిక స్థానాలు సాధించడం ఖాయం

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బీజేపీకి వాతావరణం అనుకూలంగా ఉందని. ఈ ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఆదివారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి మైదానంలో బిజెపి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోటీలో ఉన్న బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల గెలుపుతో కేంద్రం నుంచి అధిక నిధులను విడుదల చేయించి కార్పొరేషన్ అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. ఈసారి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు ఓటర్లు ఒక అవకాశం ఇవ్వాలన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర సహకారం ఎంత ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని బిజెపి అభ్యర్థులను గెలిపించుకొని కార్పొరేషన్ కు పంపించాలని ఓటర్లను కోరారు.

**బీఆర్ఎస్ కాంగ్రెస్ దోస్తులే...**

బీఆర్ఎస్ కాంగ్రెస్ దోస్తులుగా చలామణి అవుతూ పైకి మాత్రం శత్రువులుగా ఉన్నట్లుగా నాటకాలు ఆడుతున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒకరికొకరు సహకారం అందించుకుంటూ తమ వైఫల్యాలు అవినీతి అసమర్ధ పాలనను కప్పిపుచ్చుకునేందుకు బిజెపిపై అనవసర విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఆనాడు ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ప్రభుత్వమే రక్షించిందన్నారు. అదే కారణంగా ఈరోజు బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి కేసుల్లో బీఆర్ఎస్ నాయకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాపాడుతున్నారని ఇది స్పష్టంగా కనిపిస్తుందన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదాన్ని కేవలం ఒక ప్రమాదంగా చూసి వదిలేయలేమన్నారు. రాష్ట్రాన్ని కుదిపేసిన పలు కీలక కేసులకు సంబంధించిన హార్డ్‌డిస్కులు, పెన్‌డ్రైవ్‌లు, డీఎన్ఏ రిపోర్టులు, వాయిస్ సాంపిల్స్, డిజిటల్ ఎవిడెన్స్ ఇవన్నీ అక్కడే



ఉండటం ఇప్పుడు అనేక సందేహాలకు తావిస్తుందన్నారు. అనేక కేసులకు సంబంధించి ఆధారాలు వివరాలు, ఫోరెన్సిక్ ఎవిడెన్స్ ఉన్న చోటే అగ్నిప్రమాదం జరగడం ఫైళ్లు కాలిపోవడం వెనుక అనేక అనుమానాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఇది మొదటిసారి కాదని గతంలో కూడా సెక్రటేరియట్‌లో అగ్నిప్రమాదం జరిగి అనేక కీలక ఫైళ్లు తగలబడ్డాయని ఆధారాలు లేకుండా చేసే ప్రయత్నం అప్పుడూ జరిగిందన్నారు. ఈ రెండు అగ్నిప్రమాదాలపై సమగ్ర విచారణ జరపాలన్నారు.

### సాగతీతగా ఫోన్ టాపింగ్ కేసు...

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో రెండేళ్లు దాటుతున్నా ఎలాంటి ఫలితం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో ఈ వ్యవహారాన్ని సాగదీస్తోంది తప్ప అసలు దోషులను ఇప్పటివరకు పట్టుకోలేదన్నారు. దీనివల్ల తెలంగాణ ప్రజల్లో తీవ్రమైన అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును పక్కదారి పట్టించడానికే ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం కుట్రపూరితంగా జరిగిందా..? అన్న అనుమానాలు బలపడుతున్నాయన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అనేక మంది బిజెపి నాయకుల ఫోన్లు ట్యాప్ చేయడమే కాకుండా మా పార్టీ రాష్ట్ర నాయకులపై, జాతీయ నాయకులపై కూడా తప్పుడు కేసులు పెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో కాంగ్రెస్ పార్టీకి నష్టమేమీ లేదన్న భావనతోనే ఈ అగ్నిప్రమాదాన్ని కుట్రగా నిర్వహించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అని పేర్కొన్నారు. అందుకే ఈ అగ్నిప్రమాదం కేసుపై తప్పనిసరిగా స్వతంత్ర, నిష్పక్షపాత దర్యాప్తు జరగాల్సిందే అని బిజెపి డిమాండ్ చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ సీనియర్ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, బిజెపి మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు ధర్మారావు, భద్రాద్రి బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు సీనియర్ నాయకులు కె.వి రంగా కిరణ్, బిజెపి అభ్యర్థులు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న మండల అధికారులపై చర్యలు తీసుకోవాలి



**మహా దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండలంలోని అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్న రెవెన్యూ, పంచాయతీ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్ ఎస్ టి వి చైర్మన్ తెల్లం నరేష్ దొర పత్రిక ప్రకటన ద్వారా ఆరోపించారు. మండలంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను అరికట్టాలని పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు అందజేసిన వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏజెన్సీలో ప్రత్యేక చట్టాలను భూ అక్రమల నిషేధం కోసం సుప్రీంకోర్టు జారీ చేసిన జీవోలను అమలు చేయకపోవడం వలన నాన్ ట్రైబల్స్ రెచ్చిపోయి విచ్చలవిడిగా అక్రమ నిర్మాణ వ్యాపార సముదాయాలు నిర్మించుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. అక్రమ కట్టడాలను నిర్మించిన గిరిజనేత్రులపై చట్టాన్ని అమలు చేయని రెవెన్యూ పంచాయతీ అధికారులపై వేటు వేయాలని అలానే 1/70 చట్టంలో సవరణ 1978 సెక్షన్ 3(5) ప్రకారం చట్టని ఉల్లంఘించి వారిపై అమలు చేయని అధికారులపై క్రిమినల్ కేసులు వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఇరవెండిలో మెగా రక్తదాన శిబిరం



**బూర్గంపహాడ్ మహా:** ఇరవెండి యువసేన మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన తలసేమియా వ్యాధి గ్రస్తులకొరకు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా ఇరవెండి గ్రామపంచాయతీ సర్పంచ్ గుండి బాబురావు,ఉపసర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినారు. సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. తన సేమియా అనేది ఒక జన్యుపరమైన వ్యాధి ఈ వ్యాధి వచ్చిన వాళ్లకి 15 నుండి 20 రోజుల కి ఒకసారి బ్లడ్ ఎక్కించాల్సి వస్తుంది లేనిచో వాళ్ళ ప్రాణానికి ప్రమాదం తలసేమియా వ్యాధి గ్రస్థులకొరకు రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఇరవెండి యువసేన,మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వారిని అభినందనలు తెలియజేసారు.అలానే ఈ శిబిరం లో జవ్రాఖీ కోబ్రా కానిస్టేబుల్ టీమ్ కూడా పాల్గొని రక్త దాన్నాని ఇచ్చారు వారికీ కూడా హృదయ పూర్వక అభినందనలు తెలియజెస్తున్నాం. ప్రాణాలు కాపాడే వారు డాక్టర్, రక్తాన్ని ఇచ్చి ప్రాణాలు కాపాడే రక్త దాతలు కూడా డాక్టర్ తొ సమానం అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో.. యువసేన సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా స్థాయి ఒలంపియాడ్‌కి ఎంపికయిన బ్రిలియంట్ విద్యార్థులు



**బూర్గంపహాడ్ మహా:** ఆదివారం నాడు జిల్లా స్థాయిలో నిర్వహించిన శ్రీ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి ఒలంపియాడ్ ఎగ్జామ్ కి స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల విద్యార్థులు దాదాపు 50 మంది విద్యార్థులు దిగ్విజయం గా పాల్గొని తమ ప్రతిభను చాటుకుని స్టేట్ లెవెల్ లో కూడా సెలెక్ట్ అవుతామని నమ్మకంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ విద్యార్థులకు దీటుగా గ్రామీణ ఏజెన్సీ విద్యార్థులైన మా పిల్లలను ఎంతో శ్రమకోర్చి హైదరాబాద్ వంటి మహానగరం కు తీసుకువెళ్లి వారిని నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. బి.ఎన్.ఆర్ సార్ వెన్ను తట్టి ప్రోత్సహించి ఇలాంటి పోటీ పరీక్షలలో మా పిల్లలు కూడా ముందుండేలా సహకరిస్తున్నదుకు బి ఎన్ ఆర్ సార్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు మున్ముందు జరగబోయే పోటీ పరీక్షలు ఓఎం ఆర్ బేస్డ్ పరీక్షలు అయినందువలన వారి పిల్లలకు అవగాహనా కల్పించేలా ఈ పరీక్షలు వుంటాయని కొనియాడారు . ఈ పరీక్షల కు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా మెంటర్స్ గా వెళ్లినందుకు ఎంతో సంతోషముగా ఉందన్నారు.

# కాంగ్రెస్ చెత్త పాలనతో ప్రజలకు కష్టాలు

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పండి
- బీఆర్ఎస్ అభ్యర్థులకు పట్టం కట్టండి
- కార్పొరేషన్ ను మోడల్ గా తీర్చిదిద్దుతాం
- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చెత్తగా ఉండటం వల్ల ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని అభివృద్ధి సైతం కుంటుపడిందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం కొత్తగూడెం పాల్వంచ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 37వ డివిజన్ పరిధిలో పాల్వంచ మార్కెట్ ఏరియా, భజనమందిరం, స్వాతి పాఠశాల తదితర చోట్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ వచ్చిన 26 మాసాలలో ప్రజలు పడుతున్న బాధలు కష్టాలు వర్ణనాతీతం అన్నారు. అమలు కానీ హామీలిచ్చి అవి నెరవేర్చడం చేతగాక బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని నిశితంగా విమర్శించారు. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనలో గ్రామాలు పట్టణాలలో చెత్తాచెదారం పేరుకుపోయి పారిశుధ్యం కూడా పూర్తిగా లోపించిందని చెప్పారు. అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు వ్యాపారాలు సజావుగా సాఫీగా ముందుకు సాగి ప్రజలందరూ ప్రశాంతంగా జీవించాలంటే మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఈ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పాల్వంచ పరిధిలోని 37వ డివిజన్ నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్లు మల్లెల స్వప్నకుమారి చెప్పారు. ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజలకు అండగా ఉండడంతో పాటు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమయ్యే మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. సంక్షేమ ఫలాలు అందరికీ అందే విధంగా చూస్తానని చెప్పారు. నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయించేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని మల్లెల స్వప్నకుమారి అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో నాయకులు కాపు సీతామహాలక్ష్మీ, మల్లెల రవిచంద్ర, ఫారూఖ్, కార్యకర్తలు అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.




# సిపిఐ, కాంగ్రెస్ పార్టీల నక్కజిత్తుల మాటలు

- కాంగ్రెస్ మందు, సీపీఐ చికెన్ కి మోసపోవద్దు
- దొంగే దొంగ అన్నట్లుగా ఉంది కాంగ్రెస్ ,సీపీఐ పరిస్థితి
- సీపీఐ పార్టీ వాళ్ళు తప్పు చేశారని ఒప్పుకున్న ఎమ్మెల్యే కూనంనేని
- రెండు పార్టీలపై సోషల్ మీడియా వేదికగా రేగా కాంతారావు ధ్వజం
- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే కొత్తగూడెం పురపాలకం అభివృద్ధి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు





**భద్రాద్రి కొత్తగూడెం,మహా:** సిపిఐ కాంగ్రెస్ పార్టీల నక్కజిత్తుల మాటలు నమ్మి కొత్తగూడెం పురపాలక ఓటర్లు మోసపోవద్దు అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హాట్ కామెంట్ చేశారు. ఆయన సోషల్ మీడియా ఎకౌంట్ ల లో పలు కామెంట్లు పోస్ట్ చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ఓటర్లు కాంగ్రెస్, సిపిఐ పార్టీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మొద్దని కోరారు. కొత్తగూడెం పురపాలకు అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అన్నదమ్ముల కలిసి ఉంటున్న కాంగ్రెస్ పార్టీ లు కొత్తగూడెంలో ఒకరిపై ఒకరు బహిరంగంగా నిందారోపణలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మోసకారి సీఎం రేవంత్ రెడ్డి మాటల మూలంగా తమ పార్టీకి నష్టం జరుగుతుందనే భావన తో సిపిఐ పార్టీ తన మిత్ర కాంగ్రెస్ కూటమి నుంచి వేరు పడ్డారని తెలిపారు.అలాగే కొత్తగూడెం లో సీపీఐ భూకబ్జాల బాగోతం కాంగ్రెస్ పార్టీ కూడా చుట్టుకుంటుందని భావంతో ఆ పార్టీ వారు సిపిఐ కి దూరంగా ఉన్నారని ఆరోపించారు. దొంగే దొంగ అన్నట్లుగా రెండు పార్టీల తీరు ఉందని రేగా కాంతారావు దుయ్యబట్టారు. కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే మోసకారి పార్టీలకు బుద్ధి చెప్పి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# ఉధృతమైన అభ్యర్థుల మధ్య పోరు..!

- విజయంపై ఎవరి ధీమా వారిదే
- డబ్బు పంపకాలకు రంగం సిద్ధం
- నేటితో ముమ్మర ప్రచారానికి తెర
- 11న మున్సిపల్ కార్పొరేషన్ పోలింగ్




**భద్రాద్రి బ్యూరో, మహా:** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. రంగంలో ఉన్న అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ గత వారం రోజుల నుండి ప్రచారానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ సిపిఐ బిజెపి పార్టీల నుండి అభ్యర్థులు నిలబడడంతో పాటు కొంతమంది రెబల్స్, స్వతంత్ర అభ్యర్థులు రంగంలో ఉన్నారు. రోజు గడుస్తున్న కొద్ది ఎన్నికల ప్రచారం హోరెత్తుతుంది. సోమవారంతో ఎన్నికల ప్రచారం ముగియనున్నది. ప్రచారానికి ఒక్కరోజు మాత్రమే ఉండడంతో పార్టీలు అభ్యర్థుల విజయం కోసం పార్టీల సీనియర్ నాయకులు మరింత ప్రచారాన్ని ఉధృతం చేయనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమరంలో భాగంగా కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ తో పాటు ఇల్లందు అశ్వరావుపేటలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధానంగా ఫోకస్ పెట్టారు. సోమవారం చివరి రోజు కావడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం పట్టణంలోని కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోరుతూ ప్రధాన సెంటర్లలో ప్రచారం చేయనున్నట్లుగా క్యాంప్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల అయింది. ఇదిలా ఉండగా సిపిఐ అభ్యర్థుల విషయాని కాంక్షిస్తూ స్థానిక ఎమ్మెల్యే సాంబశివరావు సైతం ముమ్మర ప్రచారం చేశారు. అదేవిధంగా బిజెపి అభ్యర్థుల గెలుపు కోరుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావుతో పాటు జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిజెపి సీనియర్ నాయకులు ధర్మారావులు కూడా ఆయా డివిజన్లో ఎన్నికల ప్రచార నిర్వహించారు. పార్టీ అభ్యర్థుల కోరుతూ రంగంలో దిగి ప్రచారం చేయడంతో గల్లీలు హోరెత్తుతున్నాయి. దీంతో జిల్లావ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల రాజకీయ వేడెక్కింది.

## ప్రతి ఇంటిలో ఎన్నికలపైనే చర్చ..

ప్రతి ఇంటిలో ఎన్నికలపైనే చర్చ సాగుతుంది. ప్రధాన పార్టీల నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు కూడా ఎన్నికల గురించి మాట్లాడు కుంటున్నారు. ఎవరైనా ఇంటికి వస్తే ఎలా ఉన్నారని అడగకుండా మీ ప్రాంతంలో ఎవరు గెలుస్తారని అడుగుతున్నారు. అభ్యర్థులు మాత్రం సర్వేలపై ఆరాలు తీస్తున్నారు. పదింతలు విజయం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. విజయమో వీరస్వర్గమో తేల్చుకోవాల్సిన తరుణం కావడంతో అభ్యర్థులు భారీగా డబ్బులను వెదజల్లుతున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఎన్నికలు కొంత మంది అభ్యర్థులకు అత్యంత ఇంపార్టెంట్ గా మారాయి. ఒకవేళ గెలవకపోతే ఈ ఎన్నికలు వారికి చివరి ఎన్నికలు కావడంతో పాటు రిటైర్మెంట్ కూడా తప్పదనే చర్చ జిల్లాలో నెలకొంది. ఈ క్రమంలో ఎన్నికల హిట్ నెలకొంది. ఫలితంగా కూడా సమీకరణలు మారుతున్నాయన్న అంచనాకు రాజకీయ విశ్లేషకులు వస్తున్నారు. అన్ని పార్టీల నాయకులు ఈసారి పరిస్థితి అనుకూలంగా ఉందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే బెట్టింగ్ ముఠాలు రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. వార్డులలో ఎవరు గెలుస్తారనే జిల్లాలో ఎవరికి ఎన్ని సీట్లు వస్తాయనే అంశాలపై బెట్టింగులు సాగుతున్నట్లు ప్రచారం నెలకొంది. ప్రధానంగా ప్రచారానికి ఒక రోజు గడువు ఉండడంతో గెలుపు ఓటములపై భద్రాద్రి జిల్లా కేంద్రాల్లో తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుండడం గమనార్హం.

## గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల ఎన్నికల స్టంట్ :సిపిఎం




**చర్ల, మహా:** గ్రామ పంచాయతీలకు కేంద్రం నిధులు విడుదల ఎన్నికల స్టంట్ అని సిపిఎం పార్టీ చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు ఆరోపించారు. ఆయన ఆదివారం చర్ల మండల కేంద్రం లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాటలు కేవలం ఎన్నికల స్టంట్ అని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ లకు 3వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా రూ.259 .36 కోట్లను విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించడం విడ్డురం అన్నారు. కేంద్రం ఇచ్చింది కేవలం 8.66 శాతం నిధులు మాత్రమే నని, పెండింగ్ నిధుల గురించి కేంద్రమంత్రి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఎంత సొమ్మును గ్రామపంచాయతీ లకు ఇచ్చారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది అని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలకు నిధులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే దీనిపై ఎవరి దయా దాక్షలకు తావులేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తరువాత ఐదేళ్ల కాలంలో రూ. 5 వేల కోట్లు ఇచ్చామని కేంద్రంలోనే బిజెపి సర్కారు గొప్పగా చెబుతుంది కానీ పంచాయతీల్లో పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు భవన నిర్మాణాలు వాటి అభివృద్ధి పనులు పెరిగాయి కొన్నిటికి మరమ్మతులు చేయాలి ఉంది. గ్రామంలో పేదల అవసరాలు పెరుగుతున్నాయి కానీ కేంద్రం ఏడాదికి కేవలం 1000 కోట్లు మాత్రమే ఇస్తుండటంతో గమనార్హం అని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నేను యెడల తమ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ డిమాండ్ చేశారు. ఆదివారం పలు వసతి గృహాలను ఏఐఎస్ఎఫ్ చంద్రుగొండ మండల సమితి ఆధ్వర్యంలో పలు వసతి గృహాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ విద్యార్థులతో మాట్లాడి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రుగొండ గిరిజన వసతి గృహంలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వసతి గృహాల్లో సరిపడా తరగతి గదులు లేక విద్యార్థులు అవస్థలు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. అదేవిధంగా వ్యవస్థ గృహంలో ఫిజిక్స్ మరియు పిఈటి ఉపాధ్యాయులను తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు.వసతి గృహాల సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేసిందని వారు ఆరోపించారు అనేకసార్లు సంబంధిత అధికారులకు తెలియజేసిన అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు అనిల్ కుమార్, సాయి తేజ, అఖిల్ మండల నాయకులు హేమంత్ నాయక్, ఆనంద్ కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## మొక్కులు చెల్లించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నేలకొండపల్లి, మహా:** పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు బచ్చల కూరి నాగరాజు మేడారం వనద ేవతలైన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజుల గద్దెలను దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమములో మార్తి వెంకటరామయ్య, చిగురుపాటి పర్షవర్ధన్ , షేక్ మహబూబ్ పాషా, గరిడేపల్లి నాగరాజు, గుండా నరేష్, షేక్ షాజహాన్, తంగెల్ల నరేష్, మార్తి భరత్, షేక్ సైదా, కొత్తపల్లి సాయి, గడిపల్లి నవీన్, షేక్ లాల్ పాషా , రావూరి సాయి, బచ్చలకూరి వీరబాబు, బచ్చలకూరి సాయి , వెలిశాల సతీష్, సొంటి కార్తీక్ ,మామిడి యుగంధర్ ,తదితరులు పాల్గొన్నారు .

## మున్సిపాలిటీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి



**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్‌లకు నిర్వహించిన 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు సహాయక సిబ్బందికి ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా చేపట్టిన ఓటింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థల పరిధిలో పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఫారమ్--శ×ఎ స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్ పేపర్ల జారీ, ఓటింగ్ నిర్వహణ తదితర అన్ని దశలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పకడ్బందీగా అమలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 23 పోస్టల్ బ్యాలెట్ పేపర్లు ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా జారీ చేయగా వాటిలో 22 బ్యాలెట్లు సేవా ఓటర్లకు అందజేయడం జరిగింది. ఈ ప్రక్రియలో మొత్తం 23 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోగా ఇందులో 13 మంది పురుషులు, 10 మంది మహిళలు ఉన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 27 పోస్టల్ బ్యాలెట్ పేపర్లు జారీ చేయబడగా, అందులో 27 మంది సేవా ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించారు. ఇందులో 12 మంది పురుషులు, 15 మంది మహిళలు పాల్గొన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 110 పోస్టల్ బ్యాలెట్ పేపర్లు జారీ చేయబడగా, అందులో 110 మంది సేవా ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించారు. వీరిలో 63 మంది పురుషులు, 47 మంది మహిళలు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్పష్టం చేశారు.

# అశ్వరావుపేటలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం

- నాలుగో వార్డు అభ్యర్థి కట్ట సింధుజకు భారీ మెజారిటీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





**అశ్వరావుపేట, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాన్ని ఉద్ధృతం చేసింది. ఈ క్రమంలో నాలుగో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కట్ట సింధుజని భారీ మెజారిటీతో గెలిపించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం ఇంటింటా తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాలుగో వార్డు పరిధిలోని కాలనీలు, గల్లీలు, వీధులను సందర్శిస్తూ ప్రజలను నేరుగా కలుసుకున్నారు. ప్రతి ఇంట్లోకి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అంశాలపై ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలను ఆయన శ్రద్ధగా విన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో సుస్థిర అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజల పూర్తి మద్దతు అవసరమన్నారు. నాలుగో వార్డులో నిజాయితీగా, అంకితభావంతో పనిచేసే నాయకుడు కావాలని కట్ట సింధుజ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి అని అన్నారు. ఆమెను భారీ మెజారిటీతో గెలిపిస్తే వార్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలను కూడా ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. పేదలకు ఇళ్లు, మహిళలకు ఆర్థిక భద్రత, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు మద్దతు వంటి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. రాబోయే రోజుల్లో మున్సిపాలిటీలో కాంగ్రెస్ పాలన ఏర్పడితే అశ్వారావుపేటను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, సీపీఎం పార్టీ నాయకులు చిరంజీవి నాయుడు, జూపల్లి ప్రమోద్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జూపల్లి కోదండ వెంకట రామారావు, సీమకుర్తి వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ మున్నీర్ పాషా, కౌలూరి వెంకటేష్, షేక్ నజరుద్దీన్, షేక్ షరీఫ్, సవల హరీష్, బొడ్డు సత్యనారాయణతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, యువకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గురవమ్మ తల్లి ఆలయం లో బోర్ నిర్మాణం

**కారేపల్లి, మహా:** సింగరేణి మండలం పేరుపల్లి లో శ్రీ గురువమ్మ తల్లి ఆలయంలో పరస కుటుంబం ఆర్థిక సహాయంతో ఆదివారం బోర్ నిర్మాణ పనులను చేపట్టారు. సింగరేణి మండలంలో ప్రముఖ జాతర ఆయన గురువమ్మ తల్లి జాతర లో ,జలబిందెల కార్యక్రమాని ఘనంగా నిర్వహిస్తారు. ఆ కార్యక్రమానికి గ్రామంలోని ముదిరాజు యువకులు బావి నుండి నీళ్లు తీసుకువచ్చి గ్రామంలో ఊరేగించి అమ్మవారికి అభిషేకం చేసే ఆనవాయితీ ఉంది. జలాభిషేకానికి నీరు తీసుకువచ్చే బావి పూడిపోయింది. దీన్ని దృష్టి లో పెట్టుకుని అమ్మ వారి జాతరకు జలబిందెల, బలి అన్నం వండడానికి పర్సా వారి కుటుంబ సభ్యులు సూర్య ప్రకాష్,ఛాయాదేవి ల జ్ఞాపకార్థం ఆలయం ప్రాంగణంలో బోర్ వేయించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు గుడి కమిటీ సభ్యులు, పర్సా కుటుంబ సభ్యులకప కృతజ్ఞులు తెలిపారు .ఈ కార్యక్రమంలో పర్సా కుటుంబ సభ్యులు, రాధ కృష్ణ, హేమ చందర్ రావు, ప్రకాష్ దత్తు(సాయి), శేషగిరిరావు, రాఘువేంద్ర రావు , కాంగ్రెస్ నాయకులు మల్లెలనాగేశ్వరరావు, బానోత్ వీరభద్రం, సముద్రాల వీరన్న,గ్రామ పెద్దలు పులకాని సత్తి రెడ్డి, మద్యనపు శ్రీను, భోగిన్ని రంగయ్య,



రాయల సురేష్, తానం శ్రీనివాస్ రెడ్డి, అప్పారావు, అజ్మీర తవూరియా, ముక్క సీతారాములు, బుగ్గ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు15వ వార్డు జనసేన పార్టీ అభ్యర్థి జిల్లెల దుర్గ భవాని ప్రచార జోరు



**సత్తుపల్లి, ఫిబ్రవరి 8: మహా:** కల్లూరు మున్సిపాలిటీ 15వ వార్డులో జనసేన పార్టీ నిర్వహించిన 'గడప గడపకు జనసేన' కార్యక్రమం ప్రజల విశేష ఆదరణతో ఉత్సాహంగా సాగింది. స్టార్ క్యాంపెయినర్ హీరో తనీష్ అల్లాడి పాల్గొనడంతో ప్రచారం ఉత్కంఠగా మారింది. 15వ వార్డు జనసేన అభ్యర్థి జిల్లేళ్ళ దుర్గా అనూష మహేష్ ప్రజల మధ్య నడుస్తూ, ఇంటింటా సమస్యలు విని, వాటికి పరిష్కార మార్గాలు చూపుతానని హామీ ఇచ్చారు.ఆమె ప్రజలతో మమేకమై మాట్లాడే తీరే ఈ ప్రచారానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా తనీష్ అల్లాడి మాట్లాడుతూ జిల్లేళ్ళ దుర్గా అనూష మహేష్ గెలుపు సాధిస్తే 15వ వార్డు అభివృద్ధికి నా పూర్తి సహకారం ఉంటుందని, ప్రజల అవసరాల విషయంలో ఎప్పుడూ ముందుండి పని చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ఇన్‌చార్జి మిరియాల రామకృష్ణ, నాయకులు బండి నరేష్, రాజేష్, బండారు రామకృష్ణ, హసీనా, పాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వసనీయతకు నిలువెత్తు సాక్ష్యం

# తుంబూరు దయన్న

- "దయన్నకు చెబితే మంత్రికి చేరినట్టే.. పని జరిగినట్టే"
- ఈనెల 10న పొంగులేటి 'మహాబలం' తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం
- సమస్య ఏదైనా.. దయన్నే పరిష్కార వేదిక...

**ఖమ్మం ,మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ పటంలో ఆయనొక అజేయ శక్తి. ప్రతి పల్లెకూ ఆయన పేరు ఒక భరోసా. వ్యూహం ఆయన ఇంటి పేరు.. నమ్మకం ఆయన నైజం. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి కవచంలా, ఆయన రాజకీయ సామ్రాజ్యానికి అపర చాణక్యుడిలా నిలుస్తున్న తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం ఈ నెల 10వ తేదీ సందర్భంగా ప్రత్యేక కథనం.

## నమ్మకానికి మారుపేరు.. పొంగులేటి వెన్నంటే...

బంధుత్వంలో మేనల్లుడే అయినా, బాధ్యతలో పొంగులేటి శ్రీనివాస రెడ్డికి నిలువెత్తు అండగా నిలిచారు దయాకర్ రెడ్డి. 2013లో పొంగులేటి రాజకీయ ప్రస్థానం మొదలైన నాటి నుండి కష్టకాలంలో నీడలా, విజయాల్లో తోడుగా ఉంటూ ఒక అచంచలమైన శక్తిగా ఎదిగారు. 2019లో పొంగులేటికి ఎంపీ టికెట్ దక్కకపోయినా, ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో ఆయన ప్రాభవం తగ్గకుండా క్షేత్రస్థాయిలో కేడర్ ను సమన్వయం చేయడంలో దయాకర్ రెడ్డి చూపిన చొరవ అసాధారణం. ఏ పార్టీలో ఉన్నా పొంగులేటి మాటే శిరోధార్యంగా భావించే దయాకర్ రెడ్డి, నేడు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి గా ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో అత్యంత కీలక వ్యక్తిగా చక్రం తిప్పుతున్నారు.

## ఆత్మీయ సమరం.. విజయానికి వారధి...

గత ప్రభుత్వ హయాంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్వహించిన 'ఆత్మీయ సమ్మేళనాలు' ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ చరిత్రను మలుపు తిప్పాయి. పొంగులేటి పిలుపునిచ్చిన ఈ సమ్మేళనాలను విజయవంతం చేయడంలో దయాకర్ రెడ్డి పాత్ర అమోఘం. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఏ చిన్న పల్లెను అడిగినా అక్కడి రాజకీయ సమీకరణాలు ఆయనకు అరచేతిలో వెన్నపూసలా సుస్పష్టం. ఏ మండలంలో ఎవరికి ఎంత పట్టుంది, ఎవరిని ఎప్పుడు చేరదీయాలి అనే విషయాల్లో ఆయన వేసిన పక్కా ప్లానింగ్ వల్లే ఆ సమ్మేళనాలు ప్రభంజనాన్ని సృష్టించాయి. అధికారుల అడ్డంకులు, రాజకీయ ఒత్తిళ్లను చాకచక్యంగా దాటుకుంటూ ఊరూరా పొంగులేటి వర్గాన్ని ఏకం చేయడంలో దయన్న చూపిన కార్యదక్షత అద్వితీయం.

## సమస్య ఏదైనా.. దయన్నే పరిష్కార వేదిక

సామాన్య కార్యకర్త నుంచి ప్రజల వరకు ఎవరికి ఏ కష్టం వచ్చినా గుర్తొచ్చే మొదటి పేరు దయాకర్ రెడ్డి. మంత్రి పొంగులేటి దృష్టికి ఏ విషయాన్ని తీసుకెళ్లాలన్నా ఆయనే ఒక బలమైన వారధి. సమస్య చిన్నదైనా, పెద్దదైనా ఓపికగా విని, దాన్ని మంత్రి దగ్గరకు చేర్చి పరిష్కారం అయ్యే వరకు వెన్నంటే ఉండి భరోసా కల్పించడం ఆయన ప్రత్యేకత. "దయన్నకు చెబితే మంత్రికి చేరినట్టే.. పని జరిగినట్టే" అనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించారు. పాలేరు పట్టాభిషేకంలో కీలక పాత్ర పోషించిన ఆయన, నేడు అధికారానికి, సామాన్యుడికి మధ్య ఒక గట్టి వంతెనలా నిలుస్తున్నారు. అందుకే ఈ నెల 10న దయాకర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరిం చుకుని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు, పొంగులేటి అభిమానులు పండుగలా వేడుకలను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.

